APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 36 గుంటూరు, గురువారం 16- 10 - 2025 పేజీలు : 4 వెల. 2 /-




## బాపట్ల జిల్లా, చీరాల నియోజకవర్గం లో ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు





**చీరాల నియోజకవర్గం క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం :**బాపట్ల జిల్లా చీరాల అమ్మకంటి ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఆశాఫాలి ఉర్దూ పాఠశాలలో భారతరత్న, భారతదేశ అణు పితామహులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఎం.ఎం. కొండయ్య కుమారుడు ఎం. అమర్నాథ్ బాబు, మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ ఉల్లిపాయల సుబ్బయ్య, సూరగాని చెంచుబాబు, సయ్యద్ బాబు, షేక్ సలాం తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంకొండ కేజీబీవీ పాఠశాలకు కంప్యూటర్ బహూకరించిన, స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత ,కె కిషోర్



**( బెల్లంకొండ )(క్రైమ్ కౌంటర్) (నాయక్)** బెల్లంకొండ అడ్డ రోడ్డు నందు గల కేజీబీవీ పాఠశాలలో పాఠశాల అవసరాల నిమిత్తం కంప్యూటర్ బుధవారం,బహూకరించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత కిషోర్ మాట్లాడుతూ విద్య యొక్క ఆవశ్యకత తనకు బాగా తెలుసునని విద్యార్థులందరూ కూడా ఉన్నత ఈ విద్యను అభ్యసిస్తూ విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని, విద్యార్థుల కోసం వారి అవసరాల నిమిత్తం నా వంతుగా సహాయం చేయుటకు ఎప్పుడు ముందుంటానని తెలిపారు ,,మునుముందు రోజులలో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు తన నుంచి కొనసాగుతాయని హామీ ఇచ్చారు.పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ, మానవత్వం చూపుతున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు, ప్రశంసనీయమని, స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత , కిషోర్ ని అభినందించినారు పేద విద్యార్థులకు నాణ్యత మైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషితోడు స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు రావడం అభినందనీయమని ఇన్చార్జి సుజాత మేడం, అన్నారు దాతలు చేయూతను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలతో ఉన్నతని సాధించాలని పిలుపునిచ్చారు అనంతరం స్వచ్ఛంద సేవా సంస్థ కిషోర్ ని పాఠశాల ఉపాధ్యాయురా లు శాలువాతో సన్మానించినారు

ఈ కార్యక్రమంలో రాజశేఖర్, కొలకలూరి నాగేశ్వరరావు, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## పెదకూరపాడు హైస్కూల్లో ఘనంగా అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు ప్రభుత్వ పాఠశాలలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ.రమణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి బుధవారం పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రమణ మాస్టర్ మాట్లాడుతూ 1931లో తమిళనాడులోని రామేశ్వరంలో కలాం గారు జన్మించారని, ఆయన ఒక ప్రముఖ శాస్త్రవేత్తగా, భారత దేశ 11వ రాష్ట్రపతి (2002–2007) మరియు “మిసైల్ మ్యాన్”గా ప్రసిద్ధి చెందారన్నారు. ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పొందిన తర్వాత, ఆయన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ మరియు ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)లలో పనిచేశారని తెలిపారు పేద స్థితి నుండి వచ్చినాయన ఎన్నో ఒడిదులుకులు ఎదుర్కొని ఒక శక్తి ఎదిగి అనేక విశ్వవిద్యాలయాల నుంచి ఎన్నో గౌరవ డాక్టరేట్లు పొందారని ఆయన జీవితం విద్యార్థులు స్ఫూర్తిగా



తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయనీలు విద్యార్థులు పాల్గొన్నారు

## దటీజ్ పోలీస్... నిందితుడిని నడిరోడ్డు పై నడిపించిన పోలీసులు!





**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా రిపోర్టర్ రత్నం** అక్కయ్యపాలెం గ్రామానికి చెందిన సూరిబాబు అనే వ్యక్తి ఈ నెల 10వ తేదీన ఏడేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి పరారైన నేపథ్యంలో పోలీసులు అతన్ని అరెస్టు చేసి బుధవారం నడిరోడ్డుపై నడిపించుకుని కోర్టుకు తీసుకువెళ్లారు. మహిళలపై, చిన్నారులపై ఎవరైనా అఘాయిత్యాలకు పాల్పడితే ఇంతకంటే దారుణ చర్యలు ఉంటాయని ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఉదాహరణ చూపించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి మహమ్మద్ మెయిన్ మాట్లాడుతూ చిన్న పిల్లలపై దారుణాలకు పాల్పడే వారు ఎవరైనా సరే చట్టం ముందు తప్పించుకోలేరని అన్నారు. ఇలాంటి వ్యక్తులకు తగిన బుద్ధి చెబుతూ మరొకరికి హెచ్చరించడమే తమ ఉద్దేశమని తెలిపారు. చిన్నారులపై ఎవరైనా అఘాయిత్యాలకు పాల్పడితే సామాజికంగా బహిష్కరణ తప్పదని డిఎస్పీ హెచ్చరించారు. నిందితుడిని పట్టుకోవడంలో సీఐ శేషగిరిరావు తన బృందంతో సమర్థవంతంగా విధులు నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు.

## అచ్చంపేటలో మాజీ రాష్టపతి డాక్టర్ పీజే అబ్దుల్ కలాం కి ఘన నివాళి :



**కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూఓ ,స్ :** పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ప్రతినిధులు అచ్చంపేట గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు

దేశానికి వైజ్ఞానిక బలమిచ్చిన ‘మిస్సైల్ మ్యాన్’, శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ అని ఆ మహనీయుని స్మృతించుకుంటూ ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొయ్య శ్రీనివాసరావు, జిల్లా కార్యనిర్వా కార్యదర్శి పాటిబండ్ల బాపిరాజు, డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ పసుపులేటి పాపిరెడ్డి ,మాజీ సర్పంచ్ బిక్కి సీతయ్య, ఏఎంసీ డైరెక్టర్ చల్ల అనుపకళ, ఏవో అంబటి రమేష్, ఏఈ బి శివయ్య, మండల సేవక్ కోట చంటి, ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది మల్లికార్జునరావు, బత్తుల గోపి, సీనియర్ అసిస్టెంట్ శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాష్టపతి అబ్దుల్ కలాం కి నివాళు లర్పించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, పల్నాడు జిల్లా యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీ కంటమనేని రామచంద్రరావు, బలిజేపల్లి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల నియామకంలో అన్యాయం

డీ.హీరేహాళ్, అక్టోబరు 15 మండల విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల నూతన ఉపాధ్యాయుల నియామకంలో మండలానికి చాలా అన్యాయం జరిగిందని మురడి ఎంపీటీసీ గంగాధర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మండల ప్రజాపరిషత కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో టీచర్ల ఖాళీలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడంలో విఫలమయ్యారని, దీంతో మండలానికి తక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులను కేటాయించారని అన్నారు.

# ఉపాధ్యాయిని బోర్ర హిమని నీ సన్మానించిన ఉపాధ్యాయులు




**: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు గ్రామంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో గత నెల 5 తేదీన ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన బుర్రహిమణి నీ అభినందన సభ ఏర్పాటు చేసి బుధవారం ఘనంగా పెదకూరపాడు గ్రామంలోని ఎమ్మార్సీలో ఉపాధ్యాయులు సన్మానించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులుగా బాలబాలికలను తీర్చిదిద్దటంలో విద్యారంగంలో హిమని పాత్ర ఎనలేనిదని అన్నారు. హిమని చేసిన సేవలను గుర్తించి అవార్డు దక్కటం గర్వకారణం అని పలువురు వక్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# రాయపూడి సాంబశివరావు మాస్టర్ ని సన్మానించిన ఉపాధ్యాయులు







**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందన సభ కార్యక్రమం పెదకూరపాడు మండల విద్యా వనరుల కేంద్రం లో బుధవారం మండల విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాదరావు ఆధ్వర్యంలో మరియు ఉపాధ్యాయ మిత్రమండలి సహకారంతో నిర్వహించారు గత నెల సెప్టెంబర్ ఐదు తేదీన ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డును స్వీకరించిన పెదకూరపాడు గ్రామానికి చెందిన రాయపూడి సాంబశివరావు, మాస్టార్ ని తోటి ఉపాధ్యాయులు అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాదరావు మాట్లాడుతూ నిజంగా రాయపూడి సాంబశివరావు మాస్టారు ఉత్తమ ఉపాధ్యాయుడిగా పెదకూరపాడు మండల వ్యాప్తంగా ప్రజల హృదయాలలో ముద్ర వేసుకున్నారు అన్నారు. మాస్టారు ఎల్లవేళలా విద్యార్థులకు అందుబాటులో ఉంటూ ఎంతో మందిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దారని తెలిపారు కించిత్ గర్వం లేకుండా క్రమశిక్షణగా ఒక ఉపాధ్యాయుడు విద్యార్థులతో ఎలా మెలగాలో సాంబశివ మాస్టారు చూసి నేర్చుకోవాలని తెలిపారు. పెదకూరపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ రమణ మాట్లాడుతూ అందరితో కలివిడిగా కలిసిపోయే ఆయన తత్వం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. 75 తాళ్లూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యా రంగంలో సాంబశివరావు మాస్టారు చేస్తున్న సేవలను కొనియాడారు ఉపాధ్యాయులు పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయ రంగంలో బహుముఖ ప్రజ్ఞశాలిగా తనకు తానే సాటి అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లంకొండ గోపాలరావు, పేరేచర్ల కోటేశ్వరావు మాస్టారు, శీలం లేని సాంబశివరావు మాస్టారు, లలిత బాబు మాస్టారు, ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పిహెచ్సిలో సిపిఆర్ పై ప్రతిజ్ఞ




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు క్రోసూర్ న్యూస్ :** కమిషనర్, వైద్య ఆరోగ్యశాఖ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈనెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు కార్డియో పల్మనరీ రెసిపిరేషన్ (సిపిఆర్) పై అవగాహన అవగాహన జరుగుతున్నట్లు వైద్యాధికారిని జాఫ్రీన్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ లు తెలిపారు దీనిలో భాగంగా బుధవారం పీహెచ్సీ నందు సిపిఆర్ పై ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రాణాలను రక్షించడంలో సమయానుకూలంగా కార్డియో పల్మనరీ రెస్పిరేషన్ చేయటం యొక్క ప్రాముఖ్యతను నేను గుర్తిస్తున్నాను, నేను సరి అయిన సిపిఆర్ పద్ధతులను నేర్చుకోవడానికి అభ్యసించడానికి మరియు వాటిలో జరిగే మార్పులను తెలుసుకుంటూ నన్ను ఎప్పటికప్పుడు నవీకరించుకోవడానికి ప్రయత్నిస్తాను . ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తులకు ధైర్యం, దయ మరియు బాధ్యతతో సహాయం చేస్తాను. వృత్తిపరమైన వైద్య సహాయం అందే వరకు సహకరిస్తాను అని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు

# పెదకూరపాడు ఎమ్మెల్యేకి దైవభయం ఎక్కువ





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** సహజంగా మనం ఏదైనా పని తల పెడితే దేవుని తలుచుకొని పని మొదలుపెడతాం. పల్నాడు జిల్లా పెద్దకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కు దైవ చింతన ఎక్కువ ఆయన ఈ 15 నెలలుగా నియోజకవర్గంలో మరియు రాష్ట్రంలో ఎక్కడ తిరిగినా ముందు దేవాలయాలకు వెళ్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దేవునికి భయపడుతూ, దేవుణ్ణి ముందస్తు, దేవుని పట్ల ఉన్న భయాన్ని, భక్తిని చాటుకుంటారు అందులో భాగంగా కర్నూలు జిల్లాలోని మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి వారిని బుధవారం దర్శించుకున్నారు కూటమి ప్రభుత్వం పై, పెదకూరపాడు నియోజకవర్గ ప్రజల క్షేమం కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు

# నాభూమి బంధువులే మోసం చేశారని ఆవేదన.!!



**పెద్దవడుగూరు, అక్టోబర్ 15 క్రైమ్ కౌంటర్ సిరాము.రిపోర్టర్** ఆమెకు తాళికట్టిన భర్త ఏడాది క్రితం మృతిచెందాడు. పిల్లలు ఎవరూ లేనందున వృద్ధాప్యం సమీపించి ఆరోగ్యం సరిగ లేని సమయంలో ఆమెకు ఉన్న ఆస్తిని ఎలాగైనా కాజేయాలని బంధువు పన్ని ఫించను ఇప్పిస్తామని చెప్పి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి తీసుకేళ్లి ఉన్న భూమిని రాయించుకున్న సంఘ పెద్దవడుగూరు మండలం దిమ్మగుడిలో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల మేరకు పెద్దవడుగూ మండలంలోని దిమ్మగుడి గ్రామానికి చెందిన బాలరంగయ్య భార్య బాలనారాయణమ్మకు కండ్లగూడూరు గ్రాము సర్వేనెంబరు 14-ఏలో 1.01, 15-ఎ3లో 1.78 ఎకరాల పొలం ఉంది. ఈభూమి బాధితురాలు తల్లిఅయిన హన ద్వారా సంక్రమించిన ఆస్తి అయినందున ఈమెకు పిల్లలు ఎవరూ లేరు. భర్త బాలరంగయ్య అనారోగ్యంతో ఏడా మృతిచెందాడు. ఆ దిగులుతో బాలనారాయణమ్మ ఆరోగ్యం సరిగ లేక వెన్నుముక దెబ్బతిని మంచాన పడిఉన్న అదునుగా భావించిన ఈమె అన్న శింగనమలకు చెందిన రామకృష్ణ కుమారులు లక్ష్మీనారాయణ, నరేష్ అనే అత్తగారికి మాయమాటలు చెప్పి పించను ఇస్తారంటా నీవు రావాలని కోరారు. పెద్దవడుగూరులోని యూనియ. బ్యాంకులో ఆమె బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి అందులో వచ్చిన రూ.50వేల సొమ్మును ఆటోలో శింగన రిజిస్ట్రేషన్ కార్యాలయానికి తీసుకేళ్లారు. అక్కడ ముందస్తుగానే పథకం ప్రకారం అన్ని సిద్ధం చేసుకుని ఆమెతో వేయించుకున్నారు. రెండు మాసాలకే ఆమె పేరుతో ఉన్న భూమి మాయం అయి పై వ్యక్తుల పేరుతో పట్టాదా పాసుపుస్తకాలు వచ్చేశాయి. ఈఏడాది బ్యాంకులో క్రాప్లోను తీసుకునేందుకు రాగా వన్బి అడంగల్ నారాయణము రాలేదు. కారణం భూమి ఇతరుల పేరుతో ఆన్లైన్ చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

# క్రమం తప్పకుండా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటున్న పెదకూరపాడు మండల నాయకులు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని కంభంపాడు పరస గ్రామాల్లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం బుధవారం మండల నాయకులు నిర్వహించారు మండల టిడిపి నాయకులు బెల్లంకొండ రాంగోపాల్రావు భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు,గల్లా బాబురావు, గల్లా శివ నాగరాజు, హంద్ర ప్రసాద్, సరిపూడి కృష్ణకుమారి, షేక్ ముంతాజ్, మద్దినేని వెంకట సత్యనారాయణ, ఏటుకూరి అరవింద్, సరిపూడి గోపి, బాలయ్య రాయవరపు రామారావు, చంద్రశేఖర్, అర్తిమళ్ళ వెంకటకృష్ణారావు, మాదినేని వెంకటరావు, వెంకటకృష్ణ రావు, ఆర్తి మల్ల నంద సరిపూడి శివకృష్ణ, సర్పంచి సరిపూడి బాబురావు, తదితరులు పాల్గొన్నారు

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది: వెంకట సుబ్బారావు

**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ప్రాథమిక పాఠశాల నందు గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం అధ్యక్షులు వెంకట సుబ్బారావు పాల్గొని విద్యార్థులకు చేతుల పరిశుభ్రత గురించి వివరించారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని భోజనానికి ముందు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. చేతులు శుభ్రంగా లేకపోవడం వలన అనేక వ్యాధులు వస్తున్నాయని వెంకట సుబ్బారావు తెలియచేశారు. అనంతరం విద్యార్థులకు హ్యాండ్ వాష్, పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శివప్రసాదరావు, శరత్ బాబు, లక్ష్మణ్, శ్రీమన్నారాయణ, ప్రధానోపాధ్యాయులు శివ పార్వతి, గిరిజ నరసింహారావు, రంగారావు, జయశ్రీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# చీరాల లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభం







**చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం :**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు గురిచేయాలనే నిర్ణయానికి వ్యతిరేకంగా చేపట్టిన "కోటి సంతకాల సేకరణ కార్యక్రమం" పోస్టర్ మరియు ప్రజా ఉద్యమ పోస్టర్‌ను ఈరోజు చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు గారు రామకృష్ణాపురం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.తరువాత, కూటమి ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ప్రజా మద్దతును పొందేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాసి మల్లివాసు, బీసీ సెల్ అధ్యక్షుడు గవిని శీను, చీరాల టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాతం మేరి బాబు, దేవాంగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీరక సురేంద్ర, విద్యార్థి విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్ అశోక్, మున్సిపల్ వైస్ చైర్మన్ జైసన్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆర్మీ మేజర్ భరద్వాజ్ కు ఎమ్మెల్యే నసీర్ ఘన నివాళి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా :** ఇండియన్ ఆర్మీ మేజర్ భరద్వాజ్ మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ బుధవారం అన్నారు. సంగడిగుంటకు చెందిన మేజర్ భరద్వాజ్ రాజస్థాన్ లోని సైనిక స్థావరంలో యుద్ధ విన్యాసాలు చేస్తూ మరణించారు. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక సంగడిగుంటలో మేజర్ పార్థివదేహానికి గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మాధవి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేజర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సరిహద్దుల్లో రక్షణగా నిలిచారని చెప్పారు. మేజర్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వపరంగా పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

# పేపర్ బాయ్ నుండి భారత దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం




**( క్రైమ్ కౌంటర్ )(నాయక్ ) బెల్లంకొండ)**

దేశానికి ఏపీజే అబ్దుల్ కలాం అందించిన సేవలు వినలేనివి

విద్యార్థినీ విద్యార్థులు ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డి పర్తి చిన్న బాబురావు పిఎస్కే మౌలాలి

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలను బెల్లంకొండ మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలో బుధవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్ కోమటికుంట షేక్ సందాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో సునీత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల వైస్ కన్వీనర్ పిఎస్కే మౌలాలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డి పర్తి చిన్నబాబు రావు వీఆర్వో డి ముక్కంటి లు హాజరయ్యారు. తొలత దా.ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశానికి తన జీవితాన్నే అంకితం చేశారన్నారు. కడు పేదరికం నుంచి భారత దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతి పదవిని అలంకరించిన మహోన్నతుడన్నారు. పోక్రాన్ అణుబాంబు తయారీలో ప్రముఖ పాత్ర వహించి ప్రపంచ దేశాలను సైతం భారతదేశ వైపు చూసేటట్లు చేసిన మహోన్నత వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద కలలు కనండి ఆ కలలను సొంతం చేసుకోండని ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థులకు సూచించారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థినీ విద్యార్థులు డా.ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా ఆయన భారతదేశానికి అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్మెన్ శ్రీనివాసరావు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మిస్సైల్ మాన్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ సభ్యులు మరియు లెక్చరర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది: వెంకట సుబ్బారావు



**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ప్రాథమిక పాఠశాల నందు గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం అధ్యక్షులు వెంకట సుబ్బారావు పాల్గొని విద్యార్థుల కు చేతుల పరిశు భ్రత గురించి వివరించారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని భోజనానికి ముందు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. చేతులు శుభ్రంగా లేకపోవడం వలన అనేక వ్యాధులు వస్తున్నాయని వెంకట సుబ్బారావు తెలియచేశారు. అనంతరం విద్యార్థులకు హ్యాండ్ వాష్, పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శివప్రసాదరావు, శరత్ బాబు, లక్ష్మణ్, శ్రీమన్నారాయణ, ప్రధానోపాధ్యాయులు శివ పార్వతి, గిరిజ నరసింహారావు, రంగారావు, జయశ్రీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి శ్రీచక్ర సిమెంట్స్ కు బెస్ట్ క్వాలిటీ అవార్డు

## వరల్డ్ స్టాండర్స్ డే సందర్భంగా భారతీయ ప్రామాణికల సంస్థ ద్వారా సర్టిఫికెట్ స్వీకరించిన శ్రీ చక్ర సిమెంట్ యాజమాన్య ప్రతినిధులు

**క్రైం కౌంటర్ కారంపూడి** పల్నాడు జిల్లా కారంపూడి శివారులోని శ్రీ చక్ర సిమెంట్స్ కు బెస్ట్ క్వాలిటీ అవార్డు దక్కింది. గత నలభై సంవత్సరాలుగా సిమెంట్స్ రంగంలో దేనిలోను రాజీ పడకుండా వినియోగదారులకు నాణ్యత కలిగిన సిమెంట్ ను అందిస్తూ ఎంతో పేరు ప్రాఖ్యతలు శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం దక్కించుకుందని ఈ నేపథ్యంలో వరల్డ్ స్టాండర్డ్స్ డే సందర్భంగా భారతీయ ప్రామాణిక సంస్థ ద్వారా బెస్ట్ క్వాలిటీ అవార్డు శ్రీచక్ర సిమెంట్స్ కు దక్కింది. ఈ తరహా అవార్డు శ్రీచక్ర సిమెంట్స్ కు దక్కటం మూడవసారి. ఈ సందర్బంగా శ్రీచక్ర ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ ఎన్నో సంవత్సరాలు గా అందరిస్తూ వస్తున్నా కాస్టమర్లకు, వినియోగదారులకు, పంపిణిదారులకు, మార్కెటింగ్ సభ్యులకు తాము ఎప్పుడు రుణపడి ఉంటామని ఈ సందర్బంగా వారు తెలిపారు. శ్రీచక్ర సిమెంట్స్ ఇంత క్వాలిటీ అందిస్తున్నమంటే దానివేనుక యాజమాన్య నిరంతర శ్రమ, ఉద్యోగస్తులు కఠోర శ్రమ, ముఖ్యంగా మార్కెటింగ్ కృషి నేపథ్యంలోనే ఈ అవార్డు దక్కినట్లు అయన తెలిపారు. రానున్న రోజులలో మరింత మంచి క్వాలిటీ నాణ్యత అందించడంలో రాజీ పాడబొమని ప్రతిఒక్క కస్టమర్లకు, వినియోగదారులకు, పంపిణిదారులకు తాము జవాబుదారిగా ఉంటామని శ్రీచక్ర సిమెంట్స్ ఎప్పటికి నాణ్యత విషయంలో రాజీపడదని ఎన్నో సంవత్సరాల నుండి మమ్మల్ని అదరిస్తున్న ప్రజలకు, వినియోగదారులకు, మార్కెటింగ్



వారికీ ఈ సందర్బంగా శ్రీచక్ర సంస్థ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అధైర్య పడవద్దు అండగా ఉంటా: మద్దులూరి అమర్నాథ్

**చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** కొత్తపేట లో వడ్డీ సంఘం ప్రాంతానికి చెందిన కూచన షారోన్, గౌతమ్ లు ఆదివారం సముద్ర స్నానానికి వెళ్లి అలల ఉధృతిలో కొట్టుకుపోయి మృతి చెందిన నేపథ్యంలో బుధవారం టిడిపి ఎమ్మెల్యే కొండయ్య తనయుడు యువ నాయకులు మద్దులూరి అమర్నాథ్ వారి ఇంటికి వెళ్లి మృతుడి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని తల్లిదండ్రులు అమర్నాథ్ ను చూడగానే కన్నీటి పర్వతమయ్యారు. అధైర్య పడవద్దని నాన్నతో పాటు తాను అండగా ఉంటానని అమర్నాథ్ వారికి భరోసా ఇచ్చారు. ఏ కష్టం వచ్చినా తన వద్దకు రావాలని ఆయన తెలియజేశారు. అనంతరం వారి ఇరువురికి చలో 50,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.





# న్యాయం చేయాలంటూ హెూంగార్డ్ ఇంటి ముందు భార్య నిరసన



**చీరాల: క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం** ఈపురుపాలెం పంచాయతీ పరిధిలోని బోయినవారిపాలెం గ్రామానికి చెందిన హెూంగార్డు చంద్రశేఖర రావు భార్య తన భర్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని బుధవారం ఇంటి ముందు నిరసనకు దిగింది. ఆమె తల్లిదండ్రులు కూడా కూతురికి మద్దతుగా ఆందోళన వ్యక్తం చేశారు. హెూంగార్డు భార్య మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం తమ వివాహానికి ముందు కట్నం ఇచ్చామని అయినప్పటికీ అదనపు కట్నం తీసుకురావాలని వేధిస్తున్నట్లు వాపోయింది. తనను ప్రతిరోజు హింసిస్తున్నట్లు ఆమె వాపోయింది. జిల్లా ఎస్పీ స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె కోరింది.

# సినిమా



## సిద్దుకి సినిమా అంటే పిచ్చి.. ఈ మూవీ చూసి టిల్లును మర్చిపోతారు.. రాశీ ఖన్నా.

సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి ప్రధాన పాత్రలలో నటిస్తున్న సినిమా తెలుసు కదా. నీరజా కోన దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకలో హీరోయిన్ శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇది చాలా స్పెషల్ ఫిలిం. నాకు కథ చాలా నచ్చింది. ఇందులో రాగానే క్యారెక్టర్ లో కనిపిస్తాను. నీరజ అద్భుతంగా రాసింది. నీరజ గారి విజన్ మీ అందరికీ నచ్చుతుంది. తన నుంచి మరిన్ని మంచి సినిమాలు రావాలని కోరుకుంటున్నాను. జ్ఞాన శేఖర్ గారు సినిమాని అద్భుతంగా విజువలైజ్ చేశారు. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. మా ప్రొడ్యూసర్స్ విశ్వ గారికి కృతి గారికి థాంక్యూ. ఈ సినిమాకి వాళ్ళు బ్యాక్ బోన్. తమన్ గారు అద్భుతమైన ఆల్బమ్ ఇచ్చారు రాశిఖన్నాతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. అంజలి క్యారెక్టర్ ని అద్భుతంగా పెర్ఫాం చేసింది. సిద్దు గారి జర్నీ ఇన్స్పిరేషన్. తను వండర్ఫుల్ కోస్టర్. తనతో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. అక్టోబర్ 17న సినిమా థియేటర్స్ లో చూడండి తప్పకుండా మిమ్మల్ని ఎంటర్టైన్ చేస్తుంది. హీరోయిన్ రాశి ఖన్నా మాట్లాడుతూ%శొ% తెలుసు కదా నా మనసుకు చాలా దగ్గర సినిమా. చాలా కష్టపడ్డాం. ఇంత అద్భుతమైన క్యారెక్టర్ చేసిన రాసినందుకు నీరజాకి థాంక్యూ. జ్ఞాన్ శేఖర్ గారు ప్రతి ఫ్రేమ్ ని ఒక పెయింటింగ్ లాగా తీశారు. తమన్ గారు హిట్ ఆల్బమ్ ఇచ్చారు. సిద్దు హర్ష శ్రీనిధి నన్ను అందరిని ఒక కొత్త కోణంలో చూస్తారు. శ్రీనిధి చాలా కష్టపడింది. తన బ్యూటిఫుల్ సోల్. తనతో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. సిద్దుకి సినిమా అంటే పిచ్చి. అంత ఫ్యాక్షన్ ఉన్న కోస్టార్ ని నేను ఎప్పుడు చూడలేదు. ఈ సినిమా చూసిన తర్వాత మీరు టిల్లును కూడా మర్చిపోతారు. అక్టోబర్ 17న తప్పకుండా ఈ సినిమా అందరూ చూడాలని కోరుకుంటున్నాను.

డైరెక్టర్ నీరజకోన మాట్లాడుతూ.. విశ్వ గారికి కృతికి థాంక్యూ సో మచ్ ఫస్ట్ టైం డైరెక్టర్ కి వాళ్ళు ఇచ్చిన సపోర్టు మర్చిపోలేను ఈ సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణం మా నిర్మాతలే సిద్దు లేకుండా ఈ సినిమా ఉండేది కాదు ఈ సినిమాకి తను బ్యాక్ బోన్ నిధి రాశికి థాంక్యూ వాళ్ళిద్దరూ ఈ ప్రాజెక్టుకి రావడం అదృష్టంగా భావిస్తున్నాను ఈ ముగ్గురు సినిమాకి పిల్లర్స్ అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు హర్ష క్యారెక్టర్ మీ అందరిని అలరిస్తుంది జ్ఞాన శేఖర్ గారు అద్భుతంగా విజువల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తమన్ మ్యూజిక్ ఈ సినిమాకి బిగ్ అసెట్ రెండు పాటలు పెద్ద హిట్ అయ్యాయి బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా అద్భుతంగా ఉంటుంది మేం తీసిన సినిమాని మాకు కొత్తగా చూపించింది ఎడిటర్ నవీన్ ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.






## ఈ కాంబినేషన్ మీకూ ఇష్టమా? ఐతే మీకు యమలోకానికి టికెట్ కన్ఫార్మ్

నేటి కాలంలో ప్రతి ఒక్కరికీ టీ తాగే అలవాటు ఉంది. నిద్ర లేచింది మొదలు రోజు మొత్తంలో కప్పుల కొద్దీ టీ లాగించేస్తుంటారు. మరికొంత మందికి టీతో పాటు సిగరెట్లు కాల్చడం అలవాటు ఉంటుంది. కానీ ఈ అలవాటు ఆరోగ్యానికి చాలా హానికరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది క్రమంగా శరీరాన్ని లోపలి నుంచి క్షీణింపజేస్తుంది. ముఖ్యంగా కార్పొరేట్ కల్చర్‌లో టీ తాగుతూ సిగరెట్లు కాల్చడం ఒక ట్రెండ్‌గా మారింది. కొందరు దీనిని స్టేటస్ సింబల్‌గా కూడా భావిస్తుంటారు. బ్రేక్ టైంలో చాలా మంది ఒత్తిడిని తగ్గించడానికి సిగరెట్లు తాగుతూ, టీ లేదా కాఫీ తాగడం చాలా సందర్భాల్లో మీరూ చూసే ఉంటారు.

అయితే, ఈ అలవాటు గురించి నిపుణులు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేస్తున్నారు. టీలోని కెఫిన్, సిగరెట్లలోని నికోటిన్ ఉంటుంది. ఈ రెండింటి కలయిక శరీరానికి చాలా హానికరం. ఇది క్రమంగా మీ ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తుందని నిపుణులు అంటున్నారు. ధూమపానం ఊపిరితిత్తులకు ప్రమాదకరం. కానీ టీ లేదా కాఫీ వంటి కెఫిన్ కలిగిన పానీయాలతో ధూమపానం చేసినప్పుడు ఈ ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నికోటిన్, కెఫిన్ కలిపి తీసుకోవడం వల్ల శరీరంలోకి నికోటిన్ శోషణను గణనీయంగా పెంచుతుంది. ఇది శరీరానికి ఎక్కువ హాని కలిగిస్తుంది. ఈ కలయిక హృదయ స్పందన రేటును పెంచుతుంది. ఇది రక్తపోటును కూడా పెంచుతుంది.

దీనివల్ల కార్డియాక్ అరిథ్మియా, గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా హానికరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం టీ తాగుతూ సిగరెట్ తాగడం వల్ల ఊపిరితిత్తులలో ఆక్సీకరణ ప్రక్రియలు పెరుగుతాయి. ఇది రెట్టింపు నష్టాన్ని కలిగిస్తుంది. టీ, సిగరెట్లు కలిపి తాగే అలవాటు ఉన్నవారికి కడుపు సమస్యలు వచ్చే అవకాశం ఉంది. వారికి ఒత్తిడి, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. టీ-సిగరెట్లు అన్నవాహిక క్యాన్సర్ ప్రమాదాన్ని 30 శాతం వరకు పెంచుతాయి.

టీలో యాంటీఆక్సిడెంట్లు అనే ఫైటోన్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు. అయితే ధూమపానం చేస్తున్నప్పుడు టీ తాగడం వల్ల ఈ పోషకాలు నాశనమవుతాయి. కాబట్టి టీ, సిగరెట్ల హానికరమైన అలవాటును వెంటనే మార్చుకోవడం అవసరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ అలవాటును క్రమంగా మానేయడానికి ప్రయత్నించాలి. ముందుగా మీరు తాగే టీ లేదా కాఫీ మొత్తాన్ని క్రమంగా తగ్గించి, ఆపై పూర్తిగా మానేయాలి. ఆ తర్వాత క్రమంగా ధూమపానం మానేయడం ప్రారంభించాలి. ఉదాహరణకు మీరు రోజుకు ఐదు నుంచి ఏడు సిగరెట్లు తాగితే దానిని క్రమంగా తగ్గించాలి. ధూమపానం చేసేవారి సహవాసాన్ని నివారించడం ఈ అలవాటును మానుకోవడానికి ఒక ప్రభావవంతమైన మార్గం. శరీర అలసట, ఒత్తిడిని తగ్గించడానికి ఉపయోగించే టీ, సిగరెట్ల కలయిక మీ ఆరోగ్యానికి చాలా హానికరం. కాబట్టి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇప్పుడే ఈ అలవాటు మానేయడం మంచిది.



## తుప్పల్లో ఉందని చీప్‌గా చూడొద్దు.

మూత్రపిండాల్లో రాళ్ల (కిడ్నీ స్టోన్స్) సమస్యకు మూల కారణం యూరిక్ యాసిడ్ పెరగడం. దీనిని సకాలంలో నియంత్రించకపోతే, ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు, వాపు వంటి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. మూత్రపిండాల్లో రాళ్ల వల్ల మూత్రపిండాల వైఫల్యం ప్రమాదం కూడా పెరుగుతుంది. అందువల్ల, యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడం చాలా ముఖ్యం. మందులతో పాటు, మీరు కొన్ని ఆయుర్వేద మూలికలతో అలాగే.. మీ ఆహారంలో కొన్ని మార్పులు చేయడం ద్వారా యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించవచ్చంటున్నారు ఆయుర్వేద నిపుణులు..

అలాంటి ఆయుర్వేద మూలికలలో తిప్ప తీగ ఒకటి.. తిప్పతీగ అనేక వ్యాధులను నయం చేయడంలో ప్రభావవంతంగా ఉంటుంది. తిప్పతీగను ఆయుర్వేద మందుల్లో కూడా విరివిగా వాడతారు.. మీరు యూరిక్ యాసిడ్ సమస్యతో పోరాడుతుంటే తిప్పతీగ ఆకులు, వేర్లు ప్రయోజనకరంగా ఉంటుంది. గిలోయ్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ అంశాలు పుష్కలంగా కనిపిస్తాయి. ఇది యూరిక్ యాసిడ్ లక్షణాలను తగ్గిస్తుంది.

తిప్పతీగను రోజూ వాడటం ప్రయోజనకరంగా ఉంటుంది. తిప్పతీగ తాజా ఆకులు, కాండం కోసి బాగా ఎండబెట్టి పొడిగా రుబ్బుకోవాలి. 1 గ్లాసు నీరు, కొంచెం పొడిని ఒక గిన్నెలో వేసి సగం అయ్యే వరకు మరిగించాలి. తరువాత దానిని వడకట్టి త్రాగాలి. ఇది క్యాన్సర్, మధుమేహాన్ని కూడా నివారిస్తుంది.

ఎన్నో సమస్యలకు తిప్పతీగ రామబాణం..

తిప్పతీగలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే.. జలుబు, దగ్గు వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, మధుమేహం, గుండె జబ్బులను నియంత్రించడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

## ప్లేయింగ్ 11 నుంచి రోహిత్, కోహ్లీ ఔట్.. తొలి వన్డేకు ముందే షాకింగ్ అప్డేట్..

ప్రస్తుత కాలంలో ఆస్ట్రేలియా బౌలర్లను ఎక్కువగా ఓడించింది విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాత్రమే. స్వదేశంలో అయినా, ఆస్ట్రేలియా గడ్డపై అయినా, ఈ ఇద్దరు బ్యాటర్స్ అవకాశం దొరికినప్పుడల్లా కంగారూ బౌలర్లను చిత్తుగా ఓడించారు. కానీ, ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ అలా నమ్మలేదేమో. దీంతో అతను రోహిత్ లేదా విరాట్ కోహ్లీ లేని ఇండియా-ఆస్ట్రేలియా ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంచుకున్నాడు. ఆశ్చర్యకరంగా, పాట్ కమ్మిన్స్ ఈ జట్టులో బుమ్రాను కూడా చేర్చుకోలేదు. అతను ఆడమ్ గిల్‌క్రిస్ట్‌కు కూడా అవకాశం ఇవ్వలేదు. కమ్మిన్స్ తన ఆల్ టైమ్ ఇండియా-ఆస్ట్రేలియా కంబైన్డ్ ప్లేయింగ్ %శ×%ను స్టార్ స్పోర్ట్స్‌తో పంచుకున్నాడు. ఇందులో ఎనిమిది మంది ఆస్ట్రేలియన్లు, ముగ్గురు భారతీయ రిటైర్డ్ ఆటగాళ్ళు ఉన్నారు. పాట్ కమ్మిన్స్ తన ప్లేయింగ్ %శ×%లో ఓపెనర్లుగా డేవిడ్ వార్నర్, సచిన్ టెండూల్కర్‌లను చేర్చుకున్నాడు. బ్యాటింగ్ క్రమంలో వారి తర్వాత రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్, షేన్ వాట్సన్, మైఖేల్ బెవాన్ ఉన్నారు. కమ్మిన్స్ భారత జట్టు నుంచి ధోని, జహీర్ ఖాన్ ఇద్దరినీ ఎంపిక చేసుకున్నాడు. అతను షేన్ వార్న్, బ్రెట్ లీ, గ్లెన్ మెక్‌గ్రాత్ వంటి బౌలర్లను తన జట్టులో చేర్చుకున్నాడు.డేవిడ్ వార్నర్, సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్, షేన్ వాట్సన్, మైఖేల్ బెవాన్, ఎంఎస్ ధోని, షేన్ వార్న్, బ్రెట్ లీ, జహీర్ ఖాన్, గ్లెన్ మెక్‌గ్రాత్.విరాట్ %-% రోహిత్‌పై కన్ను..

పాట్ కమ్మిన్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేర్చకపోయినా, విరాట్, రోహిత్ వంటి ఆటగాళ్ళు ఆస్ట్రేలియాలో తమ ప్రతిభను చూపించబోతున్నారని అతను అంగీకరించాడు. ఆస్ట్రేలియా సిరీస్‌లో వారు ఆడటం ఇదే చివరిసారి కావచ్చు. కాబట్టి ఈ సిరీస్ చాలా ప్రత్యేకమైనదిగా నిరూపితమైంది. విరాట్, రోహిత్ ఇద్దరూ ఆస్ట్రేలియాలో బలమైన రికార్డును కలిగి ఉన్నారు. ఆస్ట్రేలియాలో సగటున 50 కంటే ఎక్కువ పరుగులు చేశారు. మరి ఈసారి ఏం జరుగుతుందో చూడాలి.




## 3 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు.. కట్‌చేస్తే.. నంబర్ 1తో గిల్ ప్లేస్‌కే ఎసరెట్టేశాడుగా..

క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్న అఫ్గానిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. ఇటీవల ముగిసిన బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అతని అద్భుతమైన ప్రదర్శనతో ఐసీసీ వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఏకంగా 11 వికెట్లు పడగొట్టి, రెండో వన్డేలో 5 వికెట్ల ప్రదర్శన చేసి అఫ్గానిస్థాన్ జట్టుకు చారిత్రక సిరీస్ విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు.వన్డే నంబర్ 1 బౌలర్‌గా రషీద్.. బంగ్లాదేశ్‌పై రషీద్ ఖాన్ చూపించిన స్పిన్ మాయాజాలం కారణంగానే అతను మరోసారి వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకున్నారు.

మూడు వన్డేల సిరీస్‌లో రషీద్ మొత్తం 11 వికెట్లు తీశాడు. ఇది అతని అసాధారణ ఫామ్‌కు నిదర్శనం. అలాగే, రెండో వన్డేలో కేవలం 25 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టడం అతని కెరీర్‌లో మరో ఫైవ్ వికెట్ హాల్‌గా నమోదైంది.

ఇటీవల వన్డేల్లో 200 వికెట్లు పూర్తి చేసిన తొలి అఫ్గాన్ బౌలర్‌గా కూడా రషీద్ ఖాన్ చరిత్ర సృష్టించారు. అంతేకాకుండా, వన్డేలు, టీ20లలో కలిపి 200o వికెట్లు, 150o వికెట్లు తీసిన ఏకైక ఆసియా బౌలర్‌గా కూడా అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు.

శుభ్‌మన్ గిల్‌పై పెరిగిన ముప్పు..!


రషీద్ ఖాన్ నంబర్ 1 బౌలర్‌గా తిరిగి రావడంతో, ప్రస్తుతం వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నెం. 1 స్థానంలో ఉన్న టీమ్ ఇండియా యువ సంచలనం శుభ్‌మన్ గిల్‌కు పోటీ మరింత పెరిగింది.

ఐసీసీ ర్యాంకింగ్స్ తాజా పరిస్థితి..

శుభ్‌మన్ గిల్: ప్రస్తుతం వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు.

రషీద్ ఖాన్: వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నారు.

రషీద్ ఖాన్ తన బౌలింగ్‌తో అద్భుతాలు సృష్టిస్తుండగా, అదే సిరీస్‌లో అఫ్గాన్ బ్యాటర్ ఇబ్రహీం జాద్రాన్ బ్యాటింగ్‌లో అదరగొట్టి వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 8 స్థానాలు మెరుగుపరుచుకుని ఏకంగా రెండో ర్యాంకుకు చేరుకోవడం విశేషం.



Printed by katikala Vara Prasad. Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.